హంద్రీ నీవా ఫీడర్ ఛానల్ పనులు పూర్తిచేయండి

– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర – కుప్పం: హంద్రీ నీవా కాలువ నీటిని ఫీడర్ ఛానల్ ద్వారా చెరువులకు అనుసంధానం చేసే ప్రక్రియకు అవసరమైన పనుల ను మైనర్ ఇరిగేషన్ అధికారులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం కుప్పం హార్టికల్చర్ హబ్‌లో హంద్రీనీవా సుజల స్రవంతి పనుల

2

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 4 , ఏప్రిల్ 2025

8 పేజీలు

బిందె నీటిపై బారెడు నిర్లక్ష్యం



- మూతబడ్డ ఆర్వో ప్లాంట్లు
- తుప్పుబడుతున్న పరికరాలు
- నూతన ప్లాంట్‌లకు నిధుల కేటాయింపు
- మండిపడుతున్న పల్లె జనం

ప్రభుత్వ లక్ష్యం ఘనం...
పర్యవేక్షణ శూన్యం...
గ్రామీణులకి స్వచ్ఛమైన తాగు నీరు అందించాల్సిన అధికార యంత్రాంగానికి నిర్లక్ష్యం తోడై ప్రభుత్వం ఆశయం అభాసుపాలవుతోంది.పరిశుభ్రమైన నీరు అందించే పేరుతో లక్షల రూపాయిలు దుర్వినియోగం అవుతున్నాయనడానికి వెదురుకుప్పంలో సంవత్సరాల తరబడి వాడుకలో లేకుండా తుప్పుబడుతున్న ఆర్వో ప్లాంట్లు అద్దం పడుతున్న దుస్థితి పై ప్రత్యేక కథనం. అసలేం జరిగిందంటే.

విశాలాంధ్ర – వెదురుకుప్పం: మండలంలో 222 గ్రామాలు,25 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.గ్రామీణ ప్రజానీకానికి శుద్ధి చేసిన తాగునీరు అందించాలనే లక్ష్యంతో గత వైకాపా ప్రభుత్వ హయాంలో సుమారు రెండేళ్ల క్రితం అప్పటి డిప్యూటీ సీఎం నారాయణ స్వామి సుడిగాలి పర్యటన చేసి ఆర్వో ప్లాంట్ల ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులోభాగంగా మాంబేడు,పచ్చికాపల్లం, వెదురుకుప్పం, జక్కదన,తిరుమలయ్య పల్లి లలో ఒక్కో ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు సుమారు 3లక్షలు వెచ్చించారు.హంగులు ఆర్భాటాలతో ఆర్వో ప్లాంట్లు ప్రారంభోత్సవాలు చేసి చేతులు దులుపుకొన్నారు.సుమారు రెండేళ్లు దాటినా వాడుకలోకి తీసుకురావడంలో ఇటు పంచాయితీ అధికారులు,ఆర్డబ్లుఎస్ అధికారులు విఫలమయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లక్షలాదిరూపాయలు ప్రభుత్వ నిధులు కేటాయించి పెట్టిన ఆర్వో ప్లాంటులు వాడుకలోకి తీసుకురాకపోవడం పై పల్లె ప్రజలు మండి పడుతున్నారు.అప్పట్లో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ పరికరాలు వాడుకలో లేక తుప్పుబడుతున్నాయి.ఇదిలా ఉండగా నూతనంగా మరో నాలుగు చోట్ల దేవరగుడి పల్లి,బొప్పాలమడుగు, పెరుమాళ్ళపల్లి, బొమ్మయ్య పల్లి,లలో ఆర్వో ప్లాంట్‌ల ఏర్పాటుకు మండల నిధుల కేటాయింపుపై కొందరు ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్ల ముందు ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లు వాడుకలోకి తీసుకురాకపోగా కొత్త ప్లాంట్లు ఏర్పాట్లు కు ఎలా నిధులు కేటాయిస్తారని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం సొంత లాభాలకోసమేనని ఆరోపిస్తున్నారు. ఏదిఏమైనా గ్రామీణ ప్రజానీకానికి పరిశుభ్రమైన తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ లు తక్షణమే వాడుకలోకి తీసుకురావాలని,నూతనంగా నిర్మించబోయే

2లో

ఎర్రజెండ నీడలో గుడిసెలు వేస్తాం

- పేదలపై నిర్లక్ష్యం ఎందుకు
- సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి డిమాండ్

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ : పేదల ఇంటి పట్టాల పంపిణీ విషయంలో రెవిన్యూ అధికారులు మొండి వైకరి చూపుతూ పేదలపట్ల నిర్లక్ష్యం చూపడంతో ఎర్రజెండ నీడలోనే గుడిసెలు వేయడం జరుగు తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి హెచ్చరించారు. మండల కేంద్రంలో గురువారం ప్రధాన రహదారిపై రాస్తారోకో కార్యక్రమం సిపిఐ నాయకులు నిర్వహించారు.

2

నీటి ఎద్దడి లేకుండా...

చర్యలు చేపట్టండి

– మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే, కలెక్టర్

విశాలాంధ్ర – పుత్తూరు: పుత్తూరు పట్టణంలో మునిసి పల్ కౌన్సిల్ హాల్‌లో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, నగిరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అధికా రులతో సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాలు ఇలా వున్నాయి. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగు నీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని

2లో

అలిపిరి టోల్ గేట్ ఆకస్మిక తనిఖీ

'విశాలాంధ్ర' కథనానికి స్పందించిన టిటిడి నిఘా విభాగం

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్ : రెండు రోజుల మునుపు అలిపిరి టోల్ గేట్‌లో లోపించిన నిఘా వ్యవస్థ విశాలాంధ్ర జాతీయ దిన పత్రికలో ప్రచురించడం జరిగినది. గురువారం ఉదయం టిటిడి చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ వి.హర్షవర్ధన్ రాజు ఆకస్మిక తనిఖీలుచేశారు టోల్ గేట్ లో భక్తులు తిరుమల చేరుకునేందుకు ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకొవాలన్నారు. అలిపిరి టోల్ గెట్ వద్ద విఐపి వాహనాలు, సామాన్య ప్రజల కార్లు వెళ్లే మార్గాలతో పాటు ద్విచక్ర వాహనాలు వెళ్లే మార్గాలను పరిశీంచి పలు సూచనలుచేశారు. తిరుమలకు వెళ్ళుతున్న ద్విచక్ర వాహనాలు, కార్లులను సిబ్బంది చెకింగ్ చేస్తూ అప్రమత్తంగా ఉండాల న్నారు.వాహనాలు వెళ్ళుతున్న

2లో

బారెడు నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి) ఆర్వో ప్లాంట్ల నిర్వహణ సక్రమంగా అమలు చేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.ఇదే విషయమై ఎంపిడివో పురుషోత్తం వివరణ కోరగా ఆర్వో ప్లాంట్లు వాడుకలోకి తీసుకొస్తామని అన్నారు.అదేవిధంగా నూతనంగా ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు జరుగుతోంది.నిర్వహణ సక్రమంగా నిర్వర్తించడానికి చర్యలు తీసుకుంటామని వివరించారు.

హంద్రీ నీవా ఫీడర్ ఛానల్ పనులు పూర్తిచేయండి

(మొదటి పేజీ తరువాయి) పురోగతిని జిల్లా కలెక్టర్, కడ పిడి వికాస్ మర్మత్‌తో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హంద్రీనీవా పనులను ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు, హంద్రీనీవా కాలువ నీటిని ఫీడర్ ఛానల్ ద్వారా చెరువులకు అనుసంధానం చేయడంలో భాగంగా మొదటి విడత లో 55 చెరువులకు అనుసంధానం చేసే ప్రక్రియను సంబంధించి అవసరమైన పనులను మైనర్ ఇరిగేషన్ అధికారులు చేయాలన్నారు. హంద్రీనీవా ప్యాకేజ్-1 కు సంబంధించి మొత్తం 42 కిలోమీటర్ల లలో 33 కిలోమీటర్ల లైనింగ్ లో 11.950 కిలోమీటర్లు పూర్తయినదని, ప్యాకేజ్-2 కి సంబంధించి మొత్తం 47.562 కిలోమీటర్ల లలో 37.802 కిలోమీటర్ల లైనింగ్ లో 12.760 కిలోమీటర్లు పూర్తయినదని అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజు,ఈఈ గిరి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ

(మొదటి పేజీ తరువాయి) సమయంలో స్కానింగ్ జరుగు తున్న విధానాన్ని పరిశీలిం చారు.అదేవిధంగా తిరుమలకు వస్తున్న భక్తుల బ్యాగులు, ఇతర వస్తువులు వస్తున్న స్కానింగ్ ను నిశితం గా పరిశీలించి విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారుఅలిపిరి వద్ద ఉన్న సిసి కెమెరాను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారుఈ కార్యక్ర మంలో కే.రవి మనోహర్ ఆచారి అదనపు ఎస్పీ శాంతి భద్ర తలు, సదాలక్ష్మి వివిఎస్ఓ, రమేష్ కృష్ణన్ ఏవి అండ్ ఎస్ ఓ, పురు షోత్తం విజి, రామకృష్ణ ఎస్ విఎఫ్ ఆర్ ఐ, డిఎస్పి శ్రీలత , తిరుపతి టౌన్, సుబ్రహ్మ ణ్యం సి.ఐ.డి.సి.ఆర్. బి, సాదిక్ ఆలి సీ.ఐ., టీటీడీ విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

చర్యలు చేపట్టండి

(మొదటి పేజీ తరువాయి) ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అధికారులను ఆదేశించారు. నగిరి శాసనసభ్యులు గాలి భానుప్రకాష్ తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కలిసి పుత్తూరు, వడమాలపేట అధికారులతో సమీక్ష సమావేశం పుత్తూరు పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం నిర్వహించారు పుత్తూరు మున్సిపాలిటీ, వడమాలపేట మండలాలలో త్రాగునీటి ఎద్దడిపై కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పుత్తూరు మున్సిపాలిటీలో దీర్ఘకాలికంగా సెలవులో ఉన్న శానిటరీ ఇన్స్పెక్టర్ పై దృష్టి పెట్టాలని, పుత్తూరు మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉంచుకోవడానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పుత్తూరు, వడమాలపేట మండ లాలలో గ్రామాలలో మట్టి రోడ్లు గుర్తించి వెంటనే సిసి రోడ్లు నిర్మించాలని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కోరారు. రానున్న డీఎస్సీ నోటిఫికేషన్‌తో ప్రతి తరగతికి ఒక టీచర్ ఉండేటట్లు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పుత్తూరు మున్సిపాలిటీ అయిందని, పంచాయతీ కాదని పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే గాలి బాను ప్రకాష్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే పుత్తూరు మున్సిపాలిటీలో 20 చికెన్ గున్యా కేసులు.నమోదు. అయ్యాయని, జిల్లాలో ఎక్కడా లేదన్నారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. చికెన్ గున్యా, డెంగ్యూ కేసులు రాకుండా మున్సిపాలిటీ సిబ్బంది, అధికారుల చర్యలు తీసుకోవాల న్నారు. అలాగే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర పై దృష్టి పెట్టాలని, ఎస్సీ,ఎస్టీ,బీసీ రుణాలపై ఎమ్మెల్యే ఆధ్వర్యంలో లబ్దిదారులకు అందజేయాలని వారు సూచించారు.

గుడిసెలు వేస్తాం

(మొదటి పేజీ తరువాయి) నిరసనకారులు మానవహారంగా నిలబడ్డారు. దళితుల ఇంటి పట్టాల రిలే నిరాహార దీక్ష నుంచి రాస్తారోకో వరకు 23వ రోజు చేరుకుంది. రాస్తా రోకో కార్యక్రమానికి సిపిఐ తిరుపతి జిల్లా కార్యదర్శి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కనమనంబేడు గ్రామంలోని బడుగు బలహీన వర్గాల చెందిన వారికి ఇంటి పట్టాలు పంపిణీ చేయడానికి అధికారులు నిర్లక్ష్యం వహించడం మానుకోవాలన్నారు.కనమనంబేడు రెవెన్యూ లెక దాఖలలో ఉన్న సర్వే నెంబరు 252,253,254 ఉన్న భూమిని ప్రైవేటు వ్యక్తులు భూమిని కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుని కోట్లు గడిస్తుంటే రెవెన్యూ అధికారులు వారికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. భూ బకాసూరులుస్వాధీన చేసుకుంటే రెవిన్యూ అధికారులు బోద్యం చూడడం వారిచ్చే కాసులకు కక్కుర్తి పడి పేదలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని దుయ్యపట్టారు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఉన్న ప్రభుత్వ భూములను భూస్వాములు ఆక్రమించుకొని ప్రభుత్వ భూములు పై ప్రైవేటు కేసులు నడుస్తున్నాయి అంటూ కాలయాపన చేయడం ఏమిటని ప్రశ్నించారు. రెవెన్యూ గ్రామంలో ఉన్న ఓబీసీ, ఎస్సీ, ఎస్ టి, నిరుపేదలైన కులాల వారికి ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. 23 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తుంటే పోలీసులు ని యంత్రాంగం స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నించారు.ప్రభుత్వ అధికారులు మొండి వైఖరి ఇప్పటికైనా విడిచిపెట్టి దళితులకు ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. దళితుల పక్షాన న్యాయం చేయకపోతే మండలంలో జరిగిన అవినీతిపై జిల్లాలోని ప్రజా సంఘాలను ఏకం చేసి పోరాటాలకు సిద్ధమవుతామన్నారు. గత నాలుగు నెలలుగా ఇంటి స్థలాలకు పోరాటం చేస్తుంటే జిల్లా రెవెన్యూ యంత్రాంగం,బోద్యం చూడటం ఏమిటని ప్రశ్నించారు. దళితుల ఇంటి స్థలాల పంపిణీ విషయమే జిల్లా కలెక్టర్ కు ఆర్డీవో లకు దృష్టికి తీసుకుపోయినప్పటికీ నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరించడం ఈ దేవ రహస్యం ఏమిటని వేదన చెందారు. కమ్యూనిస్టులు పోరాటంతో అనేకమైన గ్రామాల్లో భూ పంపిణీ కార్యక్రమాలు జరిగాయన్నారు. నియోజకవర్గంలో కమ్యూనిస్టు భూ పోరాటాల తో అనేకమందికి న్యాయం చేయడం జరిగిందన్నారు. అధికారుల మెడలు వంచి ఇంటి పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి అర్హులైన నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయాలి. హెచ్చరించారు. అనంతరం సత్యవేడు నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి అంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ గతనాలుగు నెలలుగా సిపిఐ ఆధ్వర్యంలో ఇంటి స్థలాలు కొరకు పోరాటం చేస్తూ రిలే నిరాహార దీక్షతో మొదలుపెట్టి రాస్తారోకో ఈ రిలే నిరాహార దీక్ష కొనసాగుతున్నదన్నారు. కమ్యూనిస్టు పోరాటంతో దళితులకు న్యాయం చేయుటకు నిరంతర పోరాటం చేస్తామని మండిపడ్డారు. ఇంటి స్థలాలు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదు కేసులకైనా సిద్ధమేనన్నారు. మండలంలో భూ సమస్యలపై వచ్చిన వారికి రెవెన్యూ అధికారులు తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య, ధనంజయ, భూ పోరాట కమిటీ సభ్యులు చింతపూడి రమణయ్య, ఉచ్చూరు సుబ్రహ్మణ్యం, కొప్పల మణి, కొప్పుల షణ్ముఖం, చంద్ర, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాల్లో చెత్త వేస్తే జరిమానాలు విధించండి

విశాలాంధ్ర - తిరుపతి : నగరంలోని ఖాళీ స్థలాలలో చెత్త వేసినా, శుభ్రంగా ఉంచుకోకపోయినా జరిమానాలు విధించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం 14, 17 వార్డుల్లో పారిశుద్ధ్య పనులను హెల్త్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాల్లోని ఖాళీ స్థలాలు చెత్త తో నిండి ఉన్నాయన్నారు. దీని వలన ప్రక్కన ఇండ్ల వాళ్ళు ఇబ్బంది పడడమే కాకుండా అపరిశు భ్రంగా తయారు అవుతోందని అన్నారు. కావున ఆ స్థలం వారిని గుర్తించి జరిమా నాలు విధించి శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. మురుగునీటి కాలు వలు లేని ప్రాంతాల్లో కాలువల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. తడి, పొడి చెత్త వేర్వేరు ఇస్తే కలిగే లాభాలను పద్మావతి పార్కులో ప్రజలకు వివరి ంచారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో తిరుపతిని మొదటి స్థానంలో ఉంచేలా అందరూ సహకరించాలని ప్రజలను కోరారు. ప్రతి వీధిలోకి చెత్త వాహనం ఒక నిర్దిష్ట సమయంలో వెళ్లేలా రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డి.ఈ. మహేష్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

వైభవంగా శ్రీ కోదండరాముని రథోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి శ్రీ కోదండరామస్వామి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు గురువారం ఉదయం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఉదయం 9.15 గంటలకు శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరాములవారు రథాన్ని అధిష్టించి నాలుగు మాడ వీధుల్లో విహరించారు. డప్పు వాయిద్యాలు, భజన బృందాలు కోలాటాలు ఆడుతుండగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు. రథం నాలుగు మాడ వీధుల్లో ఊరేగి యథాస్థానానికి చేరిన తరువాత ప్రబంధం, వేద శాత్తుమొర నిర్వహించి హారతి ఇచ్చారు.ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వ జ్ఞానమిదే.మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4 గంటల వరకు అర్చకులు తిరుమంజనం, ఆస్థానం నిర్వహించనున్నారు. రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు అశ్వవాహన సేవ వేడుకగా జరగనుంది.వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ మునిశంకర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఏప్రిల్ 4న చక్రస్నానం శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 9 నుండి 10.30 గంటల వరకు కపిలతీర్థంలో చక్రస్నానం వైభవంగా జరుగనుంది.

తాతయ్యగుంట గంగజాతర ఏర్పాట్లు చక్కగా చేద్దాం : కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి తాతయ్యగుంట గంగజా తరలో భక్తులకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కల్పించాల్సిన వసతులను చక్కగా చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరలో నగరపాలక సంస్థ చేయాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం నగరపాలక కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గంగజాతరకు వచ్చే భక్తులకు త్రాగునీరు అందించాలని, ఆలయ ప్రదేశాల్లో పడ్డ చెత్త ఎప్పటికప్పుడు తొలగించి, బ్లీచింగ్ చల్లి పరిశుభ్రంగా ఉంచాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. చెత్త ఎక్కడపడితే అక్కడ వేయనివ్వకుండా చెత్త కుండీలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లోని మార్గాల్లో వీధి దీపాలు వెలిగేలా చూసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ వారితో సమన్వయం చేసుకుని ప్రథమచికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు చేపట్టాలని ఫైర్ అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగ్ తదితరాల ఏర్పాట్లు చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఆయా విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, డిసిపి మహాపాత్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఏసిపిలు బాలాజి, మూర్తి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, డ.ఈ.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ విజయవాడ

పిటీషన్: ఇ.ఎ. 02/2024

శ్రీమతి డి. శ్రీరంజని ...పిటీషనర్/డి.హెచ్. ఆర్/కంప్లయినెంట్

అండ్:

M/s. ఉషా సంజీవరెడ్డి డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు 2 ఇతరులు ..రెస్పాండెంట్లు/జె.డి. ఆర్/అపోజిట్ పార్టీస్

నోటీసు

టు

రెస్పాండెంటు/జె.డి. ఆర్/అపోజిట్ పార్టీ నెం. 3: M/s. ఉషా సంజీవరెడ్డి డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ సైట్ ఆఫీసు: సర్వే నెం. 247/4బి, సి మల్లవరం గ్రామం, తిరుపతి రూరల్ మండలం, తిరుపతి, చిత్తూరు జిల్లా-517201.

IA/261/2025 లోని రాష్ట్ర కమిషన్ ఆదేశాల ప్రకారం ఈ నోటీసు మీకు పంపబడినది. పైపిటీషనర్/డి. హెచ్. ఆర్/కంప్లయినెంట్ అయిన శ్రీమతి డి. శ్రీరంజని గారు మహారాష్ట్ర డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ కమిషన్-II, విజయవాడలో C.C. 31/2017 ప్రకారం ఇచ్చిన తీర్పుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, విజయవాడలో పై నెంబరు పిటీషన్ E.A.02/ 2024 దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లో మీయొక్క హాజరు కొరకు తేది. 28-04-2025కి వాయిదా వేయబడినది. కావున ప్రతివాదిగా మీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, అశోక్‌నగర్, విజయవాడ నందు తేది. 28-04-2025 ఉ॥గం॥ 10.30 నిముషాలకు మీరు స్వయంగాగాని లేదా మీతరుపున న్యాయవాది గారి ద్వారాగాని హాజరై మీయొక్క అభ్యంతరములు, ఆక్షేపణలు తెలియపర్చవలెను. లేనియెడల పై పిటీషన్ మీ పరోక్షముందు తీర్మానించబడును అని ఈ మూలంగా మీకు తెలియజేయడమైనది.

MANNE HARI BABU, Advocate

#27-6-84, Sri Krishna Estate, Governorpet

Vijayawada. Cell: 9440482681

విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.శశికుమార్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండల పరిధిలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన విద్యార్థి మృతి పై సమగ్ర విచారణ చేపట్టాలని ఏ. ఐ.ఎస్. ఎఫ్ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు జి.శశి కుమార్ డిమాండ్ చేశారు. ఏ. ఐ.ఎస్ . ఎఫ్ నాయకులతో కలిసి కలశాల ఎదుట నిరసన చేపట్టారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిశంకర కళాశాలలో ఎంటెక్ చదివే జస్వంత్ అనే విద్యార్థి కలశాల లోనే మృతి చెందడం బాధాకరం అన్నారు.గతంలో కూడా ఈ కలశాలలో ఇటువంటి సంఘటనలు జరిగాయ న్నారు.ఇకనైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించి, ఇటువంటి సంఘటన లు పునరావృతం కాకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా విద్యార్థి మృతి పై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి , విద్యార్థి తల్లి దండ్రులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.ఎఫ్నాయకులు యశ్వంత్, సన్నీ , తదితరులు పాల్గొన్నారు.

కళాశాలకు కంప్యూటర్లు అందజేత

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డిఎండిప్యూటీ ప్రైవేట్ కంపెనీ వారు సిఎస్ఆర్ నిధుల కింద గూడూరు ఎస్ కే ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 10 కంప్యూటర్లను ఎమ్మెల్యే సునీల్ కుమార్ చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపాల్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్ డిగ్రీ ఇదే కళాశాలలో చదువుకున్నానని నా రాజకీయ రంగ ప్రవేశం కూడా అక్కడే జరిగిందని కాలేజీ యూనియన్ అధ్యక్షుడిగా ఉన్నారని తెలిపారు. మేము కోరిన వెంటనే డిఎం కంపెనీ వారు కంప్యూటర్లు అందజేశారని ఇంకా కాలేజీ అభివృద్ధికి మా సహ కారం ఎప్పుడూ ఉంటుందని వెల్లడించారు .ఇటీవల ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం ప్రారంభమైందని విద్యార్థిని విద్యార్థులు బాగా చదువు కొని ఉన్నత స్థాయికి వెళ్లి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచి ంచా రు. ఈ కార్యక్రమంలో నాయకులు పులిమి శ్రీనివాసులు,రహీం, లీలావతి బుజిగెందర్రావు,శ్రీనివాసులురెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి: హౌసింగ్ ఏఈ పృద్వి

విశాలాంధ్ర- వెదురుకుప్పం: పియంఏవై 1.0 పథకం కింద వివిధ దశల్లో నిర్మాణం ఆగిన ఇళ్లకు ప్రభుత్వం అందిస్తున్న అదనపు సాయం ను సద్వినియోగం చేసుకోవాలని హౌసింగ్ ఏఈ పృద్వి అన్నారు.గురువారం పచ్చికాపల్లం జగనన్న కాలనీలో లబ్ధిదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్న లబ్ధిదారులకు ఎస్సి,బిసి లకి 50 వేలు,ఎస్టీ లకు 75 వేలు అదనపు సాయం అందుతోందని ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గోకులకృష్ణ ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : స్థానిక గోకుల కృష్ణ ఫార్మసీ కళాశాలలో గురువారం నాడు ప్రముఖ బల్క్ డ్రగ్ సంస్థ దివీస్ లాబొరేటరీస్ లిమిటెడ్ వారిచే ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలగాని పవన్ కుమార్ తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలకు 96 మంది బి.ఫార్మసీ చదివిన విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు సీనియర్ హెచ్.ఆర్ లు కే.రామ కృష్ణ మరియు బి.తిరుపతయ్య మొదటగా కంపెనీ గురించి ఎంపికలకు హాజరైన విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. తదుపరి ఎంపికలకు హాజరైన విద్యార్థులకు మొదట రాత పరీక్షను నిర్వహించారు. ఇందులో అర్హత సాధించిన విద్యార్థులకు టెక్నికల్ మరియు హచ్ ఆర్ రౌండ్స్ లో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలలో ఎంపికైన విద్యార్థులను విశాఖపట్నం, కాకినాడ మరియు హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న తమ సంస్థలో ప్రొడక్షన్, క్వాలిటీ కంట్రోల్, క్వాలిటీ అస్యూరెన్స్ మరియు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ విభాగాలలో పని చేయుటకు అవకాశం కల్పిస్తారని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలగాని పవన్ కుమార్, ప్లేసెమెంట్ ఆఫీసర్ శివ కుమార్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో అన్ని కేటగిరీలలో ఖాళీలను భర్తీ చేయాలి

- ఎన్ఎంయు యూనిటీ అసోసియేషన్ డిపో సెక్రటరీ వి.బాబు

విశాలాంధ్ర-సత్యవేడు: ఆర్టీసీ శాఖలోని అన్ని కేటగిరీలలో ఖాళీలను వెంటనే భర్తీచేయాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ సత్యవేడు డిపో సెక్ర టరీ వి.బాబు కోరారు.తమ డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర ఎన్ఎంయు యూనిటీ అసోసియేషన్ పిలుపుమేరకు రెండు రోజులపాటు ఎర్ర బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.ఇందులో భాగంగా రెండో రోజు గురువారం ఉదయం స్థానిక డిపో ప్రవేశ ద్వారం వద్ద పలువురు ఎన్ఎంయు యూనిటీ అసోసియేషన్ సభ్యులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వి బాబు మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో టికెట్ తీసుకునే బాధ్యత ప్రయాణికుడే వహించేటట్టు చట్టం తీసుకురావాల న్నారు.సంస్థలో ఉద్యోగులకు పని భారం తగ్గించాలని ఆయన కోరారు. ఆరోగ్యమే రక్షించే బాధ్యత కూడా డిపార్ట్మెంటే తీసుకొని మరణాలను తగ్గించాలన్నారు.గ్యారేజ్ నందు సరిపడా సిబ్బంది ,విడిభాగాలు,టూల్స్ ఇవ్వాలన్నారు. పనిచేస్తున్న ఉద్యోగులందరికీ డిజిటల్ గుర్తింపు కార్డులను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.2019 జనవరి సర్కులర్ను వెంటనే అమలు చేయాలని కోరారు.ప్రతి ఉద్యోగి రిటైర్మెంట్ లోపు ఒకటైన ప్రమోషన్ ఇవ్వాలన్నారు.పెండింగ్లో వద్ద నాలుగు సంవత్సరాల లీవ్ ఎన్కాష్మెంట్ను ఇవ్వాలన్నారు. అత్యధిక పెన్షన్ ఆములలో ఉన్న ఇబ్బందులను తొలగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం చెంచలయ్య,డిపో అధ్యక్ష వి.పి సారధి,గ్యారేజ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ శేఖర్,కుప్పయ్య,సిసిఎస్ డెలిగేట్ జి సురేష్,కేసీఆర్ నాయకులు,డిపో నాయకులు, గ్యారేజ్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ట్రేసబుల్ పాలను సరఫరా చేయడానికి

మిల్కీ మిస్ట్‌తో మిల్క్ లైన్ భాగస్వామ్యం

విశాలాంధ్ర - చిత్తూరు : ఇన్నోటెర్రా యొక్క పాడి, పశువుల మేత వ్యాపార సంస్థ అయిన మిల్క్‌లేన్, మిల్కీ మిస్ట్ యొక్క విస్తరిస్తున్న ఉత్పత్తి శ్రేణికి అధిక-నాణ్యత, 100 శాతం మూలం గుర్తించదగిన (ట్రేసబుల్) పాలను సుస్థిరదాయకంగా సరఫరా చేయడానికి భారతదేశంలోని అత్యంత వినూత్నమైన పాల బ్రాండ్‌లలో ఒకటైన మిల్కీ మిస్ట్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. మిల్క్‌లేన్ తన పటిష్ఠ రైతుల నెట్‌వర్క్,కఠినమైన నాణ్యత నియంత్రణను ఉపయోగించి ప్రీమియం పాలను సరఫరా చేస్తుందని మిల్క్‌లేన్ మేనేజింగ్ డైరెక్టర్ హరీష్ శర్మ తెలిపారు.మరో వైపున మిల్కీ మిస్ట్ తన అధునాతన ప్రాసెసింగ్ టెక్నాలజీని, మార్కెట్ పరిధిని ఉపయోగించి అత్యుత్తమ పాల ఉత్పత్తులను అందిస్తుంది. ఈ సహకారం ముడి పాల నాణ్యత, సరఫరా గొలుసు పారదర్శకత, కార్యాచరణ సామర్థ్యం వంటి కీలకమైన పరిశ్రమ సవాళ్లను పరిష్కరిస్తుం దన్నారు. అంతిమంగా రైతులు, వినియోగదారులు ఇద్దరికీ ప్రయోజనం చేకూరుస్తుం దన్నారు.రూ. 400కి పైగా కోట్ల ఒప్పందం ప్రకారం, మిల్క్‌లేన్ మూడు సంవత్సరా లకు పైగా కాలానికి మిల్కీ మిస్ట్‌కు రోజుకు 100 కిలోలీటర్ల ప్రీమియం పాలను సరఫరా చేస్తుంది. ఈ భాగస్వామ్యం 10,000 మంది కి పైగా రైతులకు ప్రత్యక్షంగా ప్రయోజ నం చేకూరుస్తుందన్నారు. న్యాయమైన ధర, అధిక పోషకాహార పశువుల దాణా ఉత్ప త్తులను పొందేలా చేస్తుందన్నారు. మిల్కీ మిస్ట్ ప్రాసెసింగ్ కేంద్రాలకు అధిక స్వచ్ఛత కలిగిన పాలు మాత్రమే చేరేలా చూసుకోవడానికి, మిల్క్‌లేన్ తన100 శాతం బల్క్ మిల్క్ కూలర్ మోడల్ ఆపరేషన్లు, వినూత్నమైన స్టెయిన్‌లెస్ స్టీల్ డబ్బా పంపిణీ వ్యవస్థను, సేకరణ కేంద్రాలలో కఠినమైన యాంటీబయాటిక్స్,కల్తీ పదార్థాల పరీక్షలతో సహా కఠినమైన నాణ్యత నియంత్రణ ప్రోటోకాల్‌లను ఉపయోగిస్తుందని చెప్పారు.

పుల్లయ్యగారిపల్లిలో ఘనంగా నడివీధి గంగమ్మ జాతర వేడుకలు

వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే తనయుడు పులివర్తి వినీల్

విశాలాంధ్ర - చంద్రగిరి: విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండల పరిధిలోని పుల్లయ్యగారిపల్లి గురువారం, అంగరంగ వైభవంగా నడివీధి గంగమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. పుల్లయ్యగారిపల్లి జాతర వేడుకలకు ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ హజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు వినీల్‌కు ఘన స్వాగతం పలికిన నాయకులు, గ్రామస్థులు. జాతర వేడుకలను పురస్కరించుకుని గ్రామనడిబొడ్డున కొలువుదీరిన గంగమ్మ వారి విగ్రహాన్ని పసుపు కుంకుమలతో సుగంధభరిత పుష్పాలతో విశేషంగా అలంకరించారు. పులివర్తి వినీల్ నడివీధి గంగమ్మను దర్శించుకున్న అనంతరం వారు మాట్లాడుతూ చంద్రగిరి మండలం పరిధిలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు పులివర్తి వినీల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, చిత్తూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు గౌస్ బాషా, కన్నయ్య నాయుడు, ఎ జి పల్లి బాల, సక్కూరి ధనంజయ రెడ్డి, వల్లూరు శ్రీకాంత్, స్థానిక యువకులు, మహిళలు కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

తహసిల్దార్‌గా శ్రీదేవి బాధ్యతలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండల తహశీల్దారుగా శ్రీదేవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన ఐ సుబ్రహ్మణ్యం పదవీరమణ పొందడంతో ఆయన స్థానంలో శ్రీకాళహస్తి రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఏవో ఒక పని చేసిన శ్రీదేవి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈమే గతంలో తహశీల్దారుగా నియోజ కవర్గంలో సుమారు ఐదు మండలాలలో పని చేసిన అనుభవం ఉంది. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రెవెన్యూ పరమైన సమ స్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు, రెవెన్యూ నిబంధనలకు విరుద్ధంగా సమస్యలు పరిష్కారం కావన్నారు. ఏ సమస్య పరిష్కారం కావాలన్నా జిల్లా రెవెన్యూ అధికారుల ఆదేశాల మేరకే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. రెవిన్యూ సమస్యలను వేగవంతంగా పరిష్కారం చేస్తానని ఆమె విలేకరులు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన ఆమెకు రెవెన్యూ కార్యాలయం సిబ్బంది. ఆర్ ఎస్ డి టి చంద్రబాబు నాయుడు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మించల నల్లయ్య, సీనియర్ అసిస్టెంట్ నాగరాజు రెడ్డి, వి ఆర్ ఓ లు, వీ.ఆర్.ఏ లు, ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

చెత్త సేకరణను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలి

ఎంపిడిఓ పురుషోత్తం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటి నుండి చెత్త సేకరణ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చెప్పట్టాలని ఎంపిడిఓ పురుషోత్తం అన్నారు. గురువారం ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐవీఆర్ఎస్ ఫోన్ కాల్స్ ద్వారా ప్రజా అభిప్రాయాన్ని సేకరించి తగుచర్యలు తీసుకోవాలన్నారు. ఈ క్రమంలో పచ్చికాపల్లం, కొమరగుంట, వెదురుకుప్పం, పాతగుంట, నల్ల వెంగనపల్లి లలో తనిఖీలు చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామపంచాయతీల లోని అన్ని ఆవాసాల్లో విధిగా చెత్త సేకరణ జరగాలని, వివిధ రకాల ప్రసార మాధ్యమాల ద్వారా ముఖ్యంగా మైక్ అనౌన్స్మెంట్, కరపత్రాలు, బ్యానర్స్, స్వయం సహాయక సంఘాల ద్వారా ఐవీఆర్ఎస్ కార్యక్రమాన్ని అందరికీ తెలియజేసి 100 శాతం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

విధులకు అధికారులు డుమ్మా...!

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: అసలే మండే ఎండలు కాళ్లకు చెప్పులు లేక కార్యాలయముకు వచ్చిన ప్రజలు మండు తండలోనే తిరిగి నిస్సహాస్య స్థితులు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడు తున్నది. వందరోజుల పనిలో ప్రజలతో మమేకమైన సిబ్బంది ఎల్లవేళలా నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సిన గ్రామీణ ఉపాధి హామీ అధికారులే విధులు డుమ్మా కొడుతున్న సంఘటన గురువారం మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయంలో చోటు చేసుకున్నది. ప్రజలు తమ తమ పనులు కోసం కార్యాలను వస్తే కాళీ కుర్చీలు దర్శనమిస్తూ ఉండడంతో వచ్చిన ప్రజలు పని కాలేదని తిరిగి వెళ్ళిపోయారు. ఉపాధి హామీ కార్యాలయంలో సుమారు ఏడు మంది పనిచేస్తున్నారు. ఈ కార్యాలయంలో పనిచేసిన సిబ్బంది మధ్యాహ్నం కావస్తున్న కార్యాలయమునకు రాకపోవడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. ఉపాధి కూలీలు సమస్యలు పరిష్కరించుకోవడానికి వచ్చిన వారు ఎదురు చూసి వేణు తిరిగి వెళ్లిపోయారు. సిబ్బంది సక్రంగా పనిచేయ కపోవడంతో కార్యాలయం బోసిపోయినది. ఉపాధి హామీ పనులు జరిగేది అంతంత మాత్రమే అయినప్పటికీ కూలీలకు సమాధానం ఇవ్వలేని సిబ్బంది కార్యాలయం రాకపోవడం అగమ్య గోచరంగా ఉందని కూలీలు వాపోతున్నారు. ఎప్పటికైనా జిల్లా ఉపాధి హామీ సిబ్బంది చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం నరసింగాపురం గ్రామం రైల్వే ట్రాక్ పక్కన మోహన్ రావు కు చెందిన కాళీ స్థలంలో గురువారం ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం గుర్తించడం జరిగిందని గుర్తు పట్టిన వారు క్రింది ఫోన్ నంబర్ లకు తెలుపాలని చంద్రగిరి సిఐ సుబ్బరామిరెడ్డి తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వయస్సు సుమారు 50-55 మధ్య ఉండవచ్చునారు. మృతదేహం యొక్క వివరాలు: (1) నలుపు రంగు జుట్టు (ముందర వైపు తెలుపు రంగు, వెనుక వైపు నలుపు రంగు), (2) తల వెనుక బాగాన రక్త గాయం, (3) మెడ వెనుక, ముందర, బాగాన ఎడమ భుజము దగ్గర చర్మం ఉడి ఉన్నది.(4) చందనం రంగు ఫుల్ హాండ్స్ షర్ట్ అందులో అక్కడక్కడ ఎరుపు నీలం లో ఆకూ డిజైన్ ఉన్నది, (5) తెలుపు రంగు ఫుమెక్స్ కంపెనీకి చెందిన కట్ బనియన్, (6) నీలం రంగు ఫుమెక్స్ కంపెనీకి చెందిన కట్ డ్రాయర్, (7)ఎర్ర రంగు మేలతాడు, (8) తెలుపు, నీలం రంగు గల గళ్ళ లుంగీ, (9) తెలుపు, మెరూన్ రంగు గల గళ్ళ టవల్, (10) పారాగాన్ హవాయి చెప్పులు ధరించి వున్నాడని వివరాలు తెలిసినవాళ్లు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్: 9440796760, సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్:6305014261, స్టేషన్ రైటర్: 7013715383, చంద్రగిరి పోలీస్ స్టేషన్: 0877-2289020 తెలిపి సహకరించాలని కోరారు.

అర్హులకు ఇళ్ల స్థలాలు మంజూ చేయాలంటూ సిపిఐ నిరసన

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు నగరంలోని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం చిత్తూరు అర్బన్ తహసిల్దార్ కార్యాలయం ముందు నగర కార్యదర్శి గోపీనాథ్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు మాట్లాడుతూ చిత్తూరు నగరంలోని వివిధ వార్డులో నివాసం ఉంటున్న నిరుపేదలను గుర్తించి సిపిఐ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10వ తారీఖున తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి అర్జీలు సమర్పించడం జరిగింది. అందులో భాగంగానే గురువారం ఉదయం చిత్తూరు అర్బన్ తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో నిరుపేదలు తాసిల్దార్ సమర్పించిన ఆర్జీలపై ఎంక్వయిరీ చేసి అర్హత గల లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వం కుల, మతాలకు అతీతంగా, రాజకీయ పార్టీలకు ఆతీతంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, ముస్లిం, క్రిస్టియన్, మైనారిటీలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు తేనబండ తిరుపతి బెంగళూరు బైపాస్ లో కడగాలు వేసి నష్టపోయిన నిరుపేదలకు గత ప్రభుత్వం 90 పట్టాలు అనుపల్లి కొత్త లే అవుట్ నందు మంజూరు చేసింది ఎన్నికల కోడ్ వచ్చినందున సర్వే చేయకుండా జాప్యం జరిగింది. ప్రస్తుతం ఉన్న తాసిల్దార్ దృష్టికి తీసుకుపోవడం జరిగింది తాసిల్దార్ కూడా స్పందించి సర్వే చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. గత తెలుగుదేశం ప్రభుత్వంలో నిరుపేదలకు ప్రజలకు టిడ్కో గృహాలకు అప్పటి ప్రభుత్వం లబ్ధిదారుల వద్ద 500 రూపాయలు నుండి లక్ష రూపాయలు వరకు డిపాజిట్ తీసుకొని ప్రభుత్వం మారడంతో వైయస్సార్సీపి ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ లబ్ధిదారులను మోసం చేసింది. టిడ్కో గృహాలను ప్రారంభించిన తెలుగుదేశం ప్రభుత్వమే ప్రస్తుతం అధికారులు ఉంది ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని ఎవరైతే డిపాజిట్ చెల్లించారో వారికి గృహాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసేంతవరకు సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వీసీ గోపీనాథ్, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కే.మణి జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి చంద్ర, కె.రమాదేవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎం.విజయ్ కుమార్, హెచ్ బాలాజీ రావు, ఏ.కవిత, కే.లతా రెడ్డి తోపాటు ఇండ్ల స్థలాల సాధన కమిటీ సభ్యులు ప్రమీల, దీప,లావణ్య, మల్లిక, భారతి, మహిళలు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులకు చిత్రపటాలు బహుకరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విశ్రాంత ఉద్యోగులకు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దేవుని చిత్రపటాలను బహుకరించారు. పెన్షనర్స్‌డేను పురస్కరించుకుని శ్రీకాళహస్తి విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రిటైర్డ్ అయి 15 ఏళ్లు పూర్తి చేసుకున్న విశ్రాంతి ఉద్యోగులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు తన మాతృమూర్తి ఉపాధ్యాయురాలు సరోజనమ్మ జ్ఞాపకార్థం గత 20 సంవత్సరాలుగా దేవుడు చిత్రపటాలను రిటైర్డ్ ఉద్యోగులకు బహుకరించి ఘనంగా సత్కరిస్తున్నారు. ఈ చిత్రపటాలను అధ్యక్షులు వెంకయ్య, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి వెంకట రమణయ్యకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ యాంత్రిక జీవితంలో 15 ఏళ్లు పూర్తి చేసుకున్న విశ్రాంతి ఉద్యోగులకు జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల చల్లని దీవెనలు ఉండాలని కోరుకుంటున్నాను తెలియజేశారు. కార్యక్రమంలో నియోజవర్గ యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్, ముని, వేలూరు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారస్తుల దగ్గర అధిక రుసుము వసూలను నిరోధించండి: ఏఐటియుసి

విశాలాంధ్ర-వెంకటగిరి: ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో, స్ట్రీట్ వండర్స్ వీధి విక్రయదారుల సంఘం వీధి విక్రయదారుల కార్మికుల సమస్యలపై వెంకటగిరి మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేశారు, రోడ్డు వైపు కూరగాయలు పండ్లు తోపుడు బండ్లు పై వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తుల దగ్గర కాంట్రాక్టర్ అధిక మొత్తంలో వసూలు చేస్తున్నాడు అంటూ మార్కెట్ పాడిన కాంట్రాక్టర్ పై తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో వీధి విక్రయదారుల సంఘం అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ రోడ్డు వైండింగ్ మార్కెట్ పాడిన కాంట్రాక్టర్ గెజిట్ కంటే ఎక్కువ వస్తువులు చేస్తున్నాడని వారి పైన తగు చర్యలు తీసుకోవాలని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మునేంద్ర మున్సిపల్ యూనియన్ నాయకులు నియోజకవర్గ కార్యదర్శి కల్లూరు జాన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ టెక్నాలజీతో స్థిరమైన వ్యాపార అభివృద్ధి

విశాలాంధ్ర-చంద్రగిరి: తిరుపతిలో మోహన్ బాబు విశ్వవిద్యాలయం లోని కామర్స్ మరియు మేనేజ్ మెంట్ విభాగం ఆధ్వర్యంలో సత్య, హెర్సిక్, ఎస్ కె బి బిల్డర్స్ అండ్ డెవలపర్స్ సహకారంతో ఎమర్జింగ్ టెక్నాలజీస్, బిజినెస్, సస్టైనబుల్ ఇన్నోవేటివ్ బిజినెస్ ప్రాక్టీసెస్, అండ్ సోషియల్ వెల్-బీయింగ్-2025 ద్వితీయ జాతీయ సదస్సు ఏప్రిల్ 2, 3, తేదీల్లో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సదస్సులో గ్రీన్ టెక్నాలజీస్ అండ్ ద సర్క్యులర్ ఎకానమీ: పాత్వే ఫర్ సస్టైనబుల్ బిజినెస్ గ్రోత్ అనే అంశంపై నిర్వహించిన ప్యానెల్ చర్చలో ప్రముఖ వక్తలు పాల్గొన్నారు. న్యూఢిల్లీకి చెందిన ప్రసిద్ధ ఆర్థికవేత్త, అంతర్జాతీయ ద్రవ్య నిధి సలహాదారు డా. చరణ్ సింగ్ ఆర్థికాభివృద్ధిలో సేంద్రీయ వ్యవసాయం, స్థిరమైన జీవనశైలులు చేసే పాత్రను వివరించారు. బెంగళూరు గ్రీన్ టెక్నాలజీ నిపుణులు డా. చంద్రనాథ్ భాట్లా తన ఉపన్యాసంలో సాంకేతిక అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, మరియు సామాజిక అవసరాల మధ్య సమతుల్యత అవసరాన్ని నొక్కిచెప్పారు. హైదరాబాద్ కు చెందిన మరొక గ్రీన్ టెక్నాలజీ నిపుణుడు దేబాశిష్ ఘోష్ వనరుల సమర్థవంతమైన వినియోగం, రీసైక్లింగ్, వ్యర్థాలను తగ్గించడం, మరియు సహజసిద్ధమైన ఉత్పత్తుల అభివృద్ధి పై వ్యర్థాల నియంత్రణపై దృష్టి పెట్టాలని విశ్లేషించారు. ప్రొఫెసర్ డాక్టర్ ఎం. సుబ్రహ్మణ్యం ప్యానెల్ చర్చకు మోడరేటర్ వ్యవహరించారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన పరిశోధనా స్కాలర్లు మరియు విద్యార్థులు గ్రీన్ టెక్నాలజీల యొక్క వివిధ అంశాలపై తమ పత్రాలను సమర్పించారు. ఈ సదస్సు ముగింపు కార్యక్రమం సందర్భంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఎంబీఏ విభాగం ప్రొఫెసర్ మరియు హెడ్ డాక్టర్. జె. కాత్యాయని నిర్వాహకులు మాట్లాడుతూ వృత్తాకార ఆర్థిక వ్యవస్థపై అవగాహన తీసుకురావడానికి సెమినార్స్ మంచి అంశాన్ని ఎంచుకున్నారని అభినందించారు. భవిష్యత్తులో గ్రీన్ టెక్నాలజీలు కీలక పాత్ర పోషిస్తాయని, మరింత పరిశోధన అవసరమని ఆమె అన్నారు. సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు డీన్ ఇంచార్జి డా. టి.మాధవిని వైస్-చాన్స్ లర్ డా. కె.కరుణాకరన్, రీసెర్చ్ %డ% ఇన్నోవేషన్స్ డైరెక్టర్, డా. ఎ. శ్రీనివాసులు, అక్రిడిటేషన్ ఫ్యాకల్టీ డీన్ డా. ఐ. శివ అభినందించారు. ఈ సదస్సు స్థిరమైన వ్యాపార ప్రాక్టీసులు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, మరియు వినూత్నత ప్రాధాన్యతను నొక్కిచెప్పింది, దీర్ఘకాలిక ఆర్థిక పర్యావరణ అభివృద్ధికి దారి చూపించిందని స్పష్టం చేశారు.

పౌరహక్కుల దినోత్సవాన్ని తప్పకుండా జరపాలి: ఎమ్మార్పీఎస్

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మున్సిపల్ కార్యాలయంలో రెండు మండలాలకు సంబంధించి పుత్తూరు మరియు వడమాలపేట పలు ప్రజా సమస్యలపై ప్రజా వేదికకు హాజరైన తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు పుత్తూరు మండలంలో మరియు జిల్లాలో జరుగుతున్నటు వంటి పౌర హక్కుల దినమును మరియు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ మండల కమిటీని ఏర్పాటు చేయాలని పుత్తూరు మండలంలో ఇంతవరకు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయలేదని పౌర హక్కుల దినం ను సంపూర్ణంగా అందరి అధికారులతో గ్రామాల్లో జరపడం లేదని అందువల్ల గ్రామాలలో ఆఖరికి దళితుల స్మశానాలను కూడా అక్రమిస్తున్నారని దళిత గ్రామాల్లో అనేక సమస్యలు తిష్ట వేసి కూర్చున్నాయని తిరుపతి జిల్లా కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీంతోపాటు నారాయణవనం మండలం.పరిధిలో ఎన్‌హెచ్.716ఎ లో గత ఐదు సంవత్సరాలుగా మండల పరిధిలో దాదాపుగా 637 ప్రమాదాలు జరిగి ఉన్నాయి. ఈ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో కుటుంబాలు రోడ్డున పడతాయని ఎంతోమంది ప్రాణాలు కోల్పోయి ఉన్నారని ప్రమాదాలను గురించి కూడా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కలెక్టర్ స్పందించి జన సంచారం ఎక్కువగా ఉన్నటువంటి కూడళ్ల వద్ద మరియు కాలేజీలు స్కూళ్ల వద్ద బార్ గేట్లు మరియు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలలో ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా కార్యదర్శి మునివేలు, ఎమ్మార్పీఎస్ పుత్తూరు మండల అధ్యక్షుడు నీరుపాపు వినోద్ కుమార్, ఎమ్మార్పీఎస్ నారాయణవనం మండలం ఇంచార్జ్ గడ మధు పుత్తూరు ఎంఎస్‌పి నాయకులు మస్తానయ్య నాదముని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ వర్ధంతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని బీజేపీ కార్యాలయం నందు గురువారం బిజెపి రాష్ట్ర కార్యాదర్శి కోలా ఆనంద్ నేతృత్వంలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ 345వ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ భరత జాతి ముద్దు బిడ్డ, వీరత్వం, పరాక్రమానికి శివాజీ ప్రతీక అన్నారు. దేశ చరిత్రలోనే ఛత్రపతి శివాజీ మహాయోధుడుని తెలిపారు. ఆయన పేరువింటేనే హిందువుల రక్తం ఉప్పొంగుతుందని చెప్పారు. మొఘలుల దాడుల్లో హిందూ మతం అంతరించి పోతుందని. రోజుల్లో ఛత్రపతి శివాజీ మహరాజ్ మండి నిప్పు కణికలా వారితో పోరాడాడని తెలిపారు. హిందు మతాన్ని కాపాడిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి, ఎస్వీ రమణ, ప్రసాద్, కొండేటి గోపాల్, వేదం కృష్ణయ్య, వెంకటేష్, నరేష్, నాగరాజు, సుకుమార్, డిల్లీకుమార్, వాసుయాదవ్, అయ్యప్ప, అమర్‌నాథ్, భరత్‌కుమార్‌నాయుడు, హరీష్, సుధాకర్, రమేష్, రవిచంద్ర, చెందు, నరేష్ రాయల్, గిరిధర్‌సాయి, శ్రీకర్‌నాయుడు, తులసీ, నాని, చైతన్య, సిద్ధు, రాజా, పవన్, అనిల్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్య

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండల పరిధిలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. గూడూరు రూరల్ పోలీసుల కథనం మేరకు మనుబోలు లోని కోదండ రామ పురం ప్రాంతానికి చెందిన జస్వంత్ (24) అనే విద్యార్థి ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో ఎం.టెక్ రెండో సంవత్సరం చదువుతున్నారన్నారు. కాలేజీ భవనం రెండవ అంతస్తు నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. హుటా హుటిన హాస్పిటల్ కి తరలించడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. తండ్రితో కలిసి కళాశాలకు వచ్చిన విద్యార్థి తండ్రి ఎదుటే భవనం పై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడడంతో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు. విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలను పోలీసులు విచారిస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు అందరికీ ఎనిమిదవ వేతన సవరణ అమలు

విశాలాంధ్ర-తిరుపతి: కేంద్ర ప్రభుత్వ పెన్షన్ అందరికీ ఎనిమిదవ వేతన సవరణ అమలు కాదని ఆరవ వేతన కమిటీ ఏడవ వేతన కమిటీ ఎనిమిదవ వేతన కమిటీ ఏ తేదీన అమలవుతుందో ఆ తేదీ తరువాత ఉద్యోగ విరమణ చేసిన వారికి మాత్రమే ఎనిమిదవ వేతన సవరణ సిపార్స్ మేరకు పెన్షన్ సదుపాయం మెరుగు పరుస్తుందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు పార్క్ చేయడం జరిగింది. పార్లమెంట్లో బిల్లు ఆమోదమేరకు ఇది పెన్షన్ సదుపాయము 1972 నుండి ఈ బిల్లు ప్రకారము కొనసాగు తుందని పార్లమెంటులో పాస్ చేసుకున్న కేంద్ర ప్రభుత్వం దీని మీద కేంద్ర ప్రభుత్వంలో ఉన్న 60 లక్షల పైన పెన్షన్దారులు ఈరోజు అనగా మూడు ఏప్రిల్ 2025న రైల్వే పోస్టల్ బిఎస్ఎన్ఎల్ ఆర్మీ అన్ని సంఘాలు వారి వారి ఆఫీసుల ముందు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ పిలుపుమేరకు బిఎస్ఎన్ఎల్ మరియు పోస్టల్ ఆఫీసుల ముందు పెన్షన్దారులు నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమమునకు కర్లపూడి గోవిందస్వామి ఏఐటీ యూసీ జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ పెన్షన్ అన్నది పెన్షన్ దారుల హక్కు అంతేగాని కేంద్ర ప్రభుత్వం మనకు ఎటువంటి హక్కు లేదు ఉద్యోగ సమయంలో పెన్షన్ కాంట్రి బ్యూషన్ పండు నందు మాత్రమే పెన్షన్దారులకు పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా ఫ్యామిలీ పెన్షన్ ఇవ్వడం కూడా జరుగుతుంది. దీనిని తుంగలోతుకే విధముగా కేంద్ర ప్రభుత్వం పెన్షన్దారులందరినీ అన్యాయం చేసే విధంగా ఈ పార్లమెంటు 2025 బిల్లు చేయడం మంచి పద్ధతి కాదని ఇదే ఎంపీలు కూడా వర్తింప చేయాలి కదా ఉద్యోగస్తులు పెన్షన్ తీసుకుంటున్నారా అని మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగింది. ఈ బిల్లును వెనక్కి తీసుకోకపోతే అనేక పోరాటాలకు పెన్షనర్లు సిద్ధం కావాలని ఈ పెన్షన్ లందరికీ కూడా ఏఐటీయూసీ జిల్లా సమితి తోడు ఉంటుం దని ఏ ఉద్యమానికైనా వెనకాడ బోధని వివరించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు పెన్షన్ నాయకులు వైయస్ రాజు రంగయ్య, రాజగోపాల్ నాయుడు గుర్రప్ప రామచంద్రయ్య రాష్ట్ర నాయకులు వీరితోపాటు పోస్టల్ శాఖ కుమార్ స్వామి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని ప్రభుత్వం మీద నినాదాలు చేయడం జరిగినది.

రెండు లారీలు ఢీ.. డ్రైవర్లకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండలం లోని చిత్తూరు చెన్నై జాతీయ రహదారి చీలపల్లి సిఎంసి ఆస్పత్రి సమీపంలో గురువారం ఎదురెదురుగా రెండు లారీలు ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది ఎస్సై రామ్మోహన్ కథనం మేరకు చెన్నై నుండి చిత్తూరు వైపుగా వెళుతున్న కంటైనర్ను చిత్తూరు నుండి చెన్నై వైపు వెళ్తున్న కంటైనర్ లారీ డ్రైవర్ మరియప్పన్ అతివేగం మరియు నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపి మండలంలోని చిలపల్లి సీఎం ఆస్పత్రి వద్ద చెన్నై నుండి చిత్తూరు వైపు వస్తున్న లారీ కంటైనర్ను ఎదురుగా ఢీకొనడంతో రెండు లారీలు పూర్తిగా నుజు నుజ్జు కావడంతోపాటు డ్రైవర్ కాళీశ్వరన్ (35) కు తీవ్ర గాయాలు కాగా అదేవిధంగా నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపి ప్రమాదానికి కారణ మైన మరియప్పన్ కూడా తీవ్ర గాయాలు కావడంతో చిలపల్లి సిఎంసి ఆసుపత్రి నందు చికిత్స నిమిత్తం చేర్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రమాద ఘటనపై చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆరా తీశారు. ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు కుమారస్వామి మోహన్ లను సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు అందించేలా చర్యలు చేపట్టారు.

భాష్యం ప్రాపోస్ట్, భాష్యం బ్లూమ్స్ సిబియస్ఇ స్కూల్ ప్రారంభం

విశాలాంధ్ర- తిరుపతి: స్థానిక అవిలాల, ఆర్.సి.రోడ్ తిరుపతి నందు భాష్య రిప్లయ్ సి.బి.యస్.ఇ స్కూల్ ప్రారంభోత్సవంను ఘనంగా జీనల్ ఇశబోతే లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యా సంస్థల అధినేత భాష్యం రామకృష్ణ, వైస్‌ఛైర్మన్ భాష్యం. హనుమంతు, మేనేజింగ్ డైరక్టర్ భాష్యం సాకేత రామ్ పూజతో ప్రారంభించారు. విద్యార్ధులలో బాల్యం నుండే సృజనాత్మకతను వెలికి తీయడానికి భాష్యం విద్యా సంస్థలు ఎప్పుడూ ముందుంటాయని దానిలో భాగంగానే సి.బి.యస్. ఇ స్కూల్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శిరీషా, నగరంలోని ప్రముఖులు జీనల్ పెన్సిపల్స్, ఉపాధ్యాయులు, ఉపాధాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టండి: ఈఓపీఆర్డీ శారదాదేవి

విశాలాంధ్ర-పెద్దపంజాణి: పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈఓపిఆర్డీ శారదాదేవి అన్నారు. గురువారం మండలంలోని కోగిలేరు గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మురుగునీటి కాలువలు తరచూ శుభ్రం చేయాలన్నారు. ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్తా చెదారం వేయరాదని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాతీయ రహదారుల ప్రక్కన పేడ దిబ్బలు వేయరాదని తెలిపారు. ఇప్పటికే పేడ దిబ్బలు ఉన్నట్లు గుర్తించినట్లైతే సంబంధిత యజమానికి తెలిపి వెంటనే తొలగించాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చాలని కార్యదర్శులకు సూచించారు. అనంతరం పొట్టగానిపల్లెలో పర్యటించి పారిశుద్ధ్య కార్మికులు చేపడుతున్న చెత్త సేకరణ కార్యక్రమంపై ఆరా తీశారు. ప్రతి సోమవారం ప్రభుత్వం నిర్దేశించిన ఫోన్ నెంబర్ల ద్వారా చెత్త సేకరణ, పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటారన్నారు. అలా ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు ప్రజలు ఫోన్ తీసి తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి సుజాత పాల్గొన్నారు.

గురుదక్షిణామూర్తికి ప్రత్యేకపూజలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ముక్కంటి ఆలయంలో గురుదక్షిణా మూర్తికి గురువారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గురుదక్షిణామూర్తికి పలు రకాల అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో ప్రారంభమైన టెన్త్ స్పాట్ వాల్యుయేషన్

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలోని పిసిఆర్ హై స్కూల్లో టెన్త్ స్పాట్ వాల్యుయేషన్ గురువారం ప్రారంభమైంది. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఈనెల 1 తేదీన ముగిసిన నేపథ్యంలో ప్రశ్నాపత్రాల మూల్యాంకన పర్వం ప్రారంభమైంది. చిత్తూరు చేరుకున్న వివిధ జిల్లాలకు చెందిన ప్రశ్నాపత్రాల మూల్యాంకన ప్రక్రియ జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి ఆధ్వర్యంలో ప్రారంభమైంది. సుమారు 1400 మంది సిబ్బందితో ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఇందుకోసం జిల్లా విద్యాశాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టింది. భారీ బందోబస్తు మధ్య స్పాట్ వాల్యుయేషన్ కొనసాగుతుంది.

గూడూరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక గురువారం గూడూరు కోర్ట్ ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగింది. గూడూరు బార్ నూతన అధ్యక్షునిగా సోమిశెట్టి ఉమాశంకర్, ఉపాధ్యక్షులు కే హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఏం వెంకట కృష్ణయ్య, కోశాధికారిగా ఎస్ కె వహీద, లైబ్రరీ సెక్రటరీగా యాసఫ్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా ప్రతాప్ కుమార్, మహిళా ప్రతినిధిగా ఎస్ కె నాగూర్, కార్యనిర్వాహక కమిటీ సభ్యులుగా కే నవకోటి, ఈ సుమన్, జీ ఏడుకొండలు, పీ.సుమన్, ఎస్కె మహబూబ్ భాషలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శిగా మారెళ్ల శ్రీనివాసులు, ఆరవ పార్వతయ్యలు పోటీపడగా మొత్తం 92 ఓట్లు పోలయ్యాయి. మారెళ్ల శ్రీనివాసులకు 75 ఓట్లు, ఆరవ పార్వతయ్యకు 17 ఓట్లు రాగ శ్రీనివాసులు 58 ఓట్లతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారి యండీ సర్దార్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా కార్యవర్గ సభ్యులను న్యాయవాదులు సాయి కుమార్ రెడ్డి,కొత్తపల్లి వసంత్ కుమార్, చంద్రమోహనరెడ్డి, విజయరామ రాజు, కెవి కృష్ణయ్య, శ్రీధర్, గోపాల్ రెడ్డి, కోటేశ్వరావు, ఎన్వి, వనం ప్రసాద్, తీగల చంద్రశేఖర్, పచ్చికల అనీల్, ఈదురు మధుకర్, యనమల గురుసాయి, పులవర్తి నరేంద్ర, సర్వేపల్లి దయాకర్, సన్నిబోయిన శ్రీనివాసులు యాదవ్ విజయ్ భాస్కర్ రెడ్డి, సునీల్, మోహన్,పులికొండ శ్రీనివాసులు తదితరులు పూలమాలలు వేసి సత్కరించి అభినందించారు.

చిత్తూరులో వర్షం

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో గురువారం మోస్తా వర్షం కురిసింది. దీంతో ఒక్కసారిగా వాతావరణం మారింది. మేఘాల కమ్ముకోవడంతో కొంతసేపు నగరంలో ఆహ్లాద భరిత వాతావరణం నెలకొంది. పెద్ద కొద్దిరోజులుగా బాలుడు ప్రతాపంతో ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్న నేపథ్యంలో ఈ వర్షం కొంత ఉపశమనం కల్పించింది తదుపరి మధ్యాహ్నం మాత్రం ఎండ విపరీతంగా ఉన్న తదుపరి సాయంత్రం వాతావరణం కొంతవరకు చల్లబడింది.

సుదర్శన్‌ను వెంటనే విధుల నుండి తొలగించాలి

ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-పలమనేరు: లెక్చరర్గా పనిచేస్తూ గతంలో విద్యార్థినిలతో పలు లైంగిక ఆరోపణలు ఎదుర్కొన్న సుదర్శన్ ను వెంటనే విధుల నుంచి తొలగించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేసారు. అందులో భాగంగా గురువారం పట్టణంలోని వర్రి చెన్నారెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కు ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మున్నా మాట్లాడుతూబిలి ప్రశాంతతకు మారు పేరైన వర్రి చెన్నారెడ్డి డిగ్రీకళాశాలకు ఈ కీచక ఉపాధ్యాయుడు అవసరమా అని పలువురు ప్రశ్నిస్తున్నారని గతంలో అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గ పరిధి వాల్మీకిపురం ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఆరువందల మంది విద్యార్థులకు కామర్స్ బోధిస్తున్న ఉపాధ్యాయుడు సుదర్శన్ నడవడిక మొదటి నుండీ వివాదా స్పదమే ఉందన్నారు. విద్యార్థినులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన గురువే సాక్షాత్తు సరస్వతి నిలయమైన తరగతి గదిలో పాఠాలకు బదులు అసభ్యకర మాటలతో విద్యార్థులను లైంగికంగా వేధించారని తెలిపారు. తరగతి గదికి ఆ అధ్యాపకుడు వస్తున్నాడంటే.. విద్యార్థినులు హడలిపోయేవారని తాను చెప్పినట్లు వినకపోతే పరీక్షల్లో మార్కులు కట్ చేస్తానని విద్యార్థులకు బెదిరింపులు. తమపై జరుగుతున్న అకృత్యాలను తల్లిదండ్రులకు చెబితే ఎక్కడ కళాశాల మాన్పించేస్తారోనని విద్యార్థినులు కొంతకాలం సంయమనం పాటించినా ఆ అధ్యాపకుడు ప్రవర్తనలో మార్పురాలేదన్నారు. దీంతో విద్యార్థినీ విద్యార్థులు ఫిబ్రవరి 9వతేదీన కళాశాల ప్రిన్సిపాల్ బాబుకు లిఖితపూర్వకంగా పిర్యాదు చేశారన్నారు. అప్పట్లో రాష్ట్రంలో పెద్ద దుమారం లేపిన సుదర్శన్ ఉదంతంపై స్పందించిన ఆర్జేడీ కళాశాలకు చేరుకొని విచారణ చేపట్టారు. అనంతరం అధికారులు చేసిన విచారణలో ఒళ్ళు గగుర్పొడిచే విధంగా ఉపాధ్యాయుడు సుదర్శన్ ప్రవర్తన ఉండడంతో రాష్ట్రస్థాయి అధికారులకు నివేదిక సమర్పించారు. గత నెల 25వ తేదీ ఆ మధ్య వయస్కుడు నుండి పలమనేరు డిగ్రీ కళాశాలకు ట్రాన్స్ఫర్ మీద రావడం జరిగిందన్నారు ఇలాంటి కీచక అధ్యాపకులు అవసరమా అని ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఎ ఐ ఎస్ ఎఫ్ గా విద్యార్థినుల పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. వీలైనంత త్వరగా అతనిని విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో విద్యార్థులను, విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు విగ్నేష్, విలియం, పూర్ణచందు, జిల్లా నాయకులు మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

గర్భ కండ్రిగ భూముల సమస్యను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-కోట: రైతులు గత తొమ్మిది సంవత్సరాలగా ఎదుర్కొంటున్న గర్భకండ్రిక భూముల సమస్యను పరిష్కరించి న్యాయం చేస్తామని జిల్లాజాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. మండల పరిధిలోని వెంకన్నపాలెం పంచాయతీలో 342 ఎకరాల 77 సెంట్లు భూమి సర్వీస్ఇనాం భూములు కావటంతో ముటేషన్ జరగక పోవడంతో రైతులు అనేకమార్లు ప్రజాప్రతినిధులకు,రెవెన్యూ అధికారులకు అర్జీలు అందజేసినప్ప టికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో స్థానిక సర్పంచ్ మధుయాదవ్ రైతులతో కలసి శాసనసభ్యులు సునీల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి సమస్యను పరిష్కరిం చేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ దృష్టికి తీసుకెళ్లారు దీంతో గురువారం జాయింట్ కలెక్టర్,సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాతో కలసి ఆభూములకు చెందిన పట్టాదారు పాస్ పుస్తకాలు,రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లును పరిశీలించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భూములపై సమగ్ర విచారణ జరిపి రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ జయజయ రావు, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ మల్లికార్జునరావు, ఆర్ఐ మధులత, ఎస్.ఐ.పవన్ కుమార్, సర్వేయర్ గోపిరెడ్డి, వీఆర్వో కృష్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంపై నిప్పులు చేరిగిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మరియు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి

విశాలాంధ్ర-నాయుడు పేట: తిరుపతి జిల్లా నాయుడు పేటలో మాజీ ఎమ్మెల్యే కిలి వేటి సంజీవయ్య తన నివా సంలో ఏర్పాటుచేసిన విలేకరు ల సమావేశంలో మాట్లాడు తూ నెల్లూరు జిల్లా వైఎస్ ఆర్సిపి అధ్యక్షులు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పై అక్రమ కేసులు బనాయించి ఆయనను జైలుకు పంపించాలని ఈ కూటమి ప్రభుత్వం వ్యూహాలు రచిస్తుంది అని అన్నారు, అదేవిధంగా వైయస్సార్సీపీ నాయకుల మీద మరియు కార్యకర్తల పైన అక్రమ కేసులు పెట్టి బెదిరించి భయబ్రాంతులకు గురి చేస్తున్నారు. ఈ ఉడత బెదిరింపులకు అక్రమ కేసులకు భయపడేది లేదని తమకు అండగా మా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నారని తెలియజేశారు. 2024 ఎలక్షన్లో ఈ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అంటూ మోసపూరితమైన హామీలు ఇచ్చి అబద్ధపు మాయ మాటలు చెప్పి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. కానీ ఇప్పటివరకు ఏ ఒక్క హామీ, ఏ పథకం ప్రజల దగ్గరకు దరి చేరలేదు, ఇప్పటికైనా ఈ కూటమి ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని ప్రజలకు మంచి చేయమని, ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దని, రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగ నడుస్తుందని అది మానేసి అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు చేయాలని ఆయన అన్నారు. రాబోయేది మా ప్రభుత్వం అని అది గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. తమ వెంట ఇప్పటికీ ఎప్పటికీ మా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నారని తెలియజేశారు. ఆయన వెంట మాజీ ఎన్డిసిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మరియు నాయుడుపేట మున్సిపల్ చైర్మన్ కటకం దీపిక మరియు వైఎస్ఆర్సిపి నాయకులు ఒట్టూరు కిషోర్ యాదవ్, కలిగి మాధవరెడ్డి మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లు లోకసభ ఆమోదించడంపై కోలా ఆనంద్ హర్షం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వక్ఫ్ సవరణ బిల్లు లోకసభ ఆమోదించడంపై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తిలోని బిజెపి పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించి బిల్లుకు మద్దతు ఇచ్చిన కూటమి అధినేతలు సిఎం నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటి సిఎం కొణిదల పవన్ కళ్యాణ్‌కి ఘనంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ.. అధికార విపక్షాల మధ్య రాజ్యసభలో 12 గంటల పాటు జరిగిన వాడి వేడీ చర్చ అనంతరం.. వక్ఫ్ సవరణ బిల్లును లోక్ సభ ఆమోదించిందని, రాజ్యసభలోని ప్రజాప్రతినిధులు బిల్లుకు అనుకూలంగా 288 ఓట్లు రాగ వ్యతిరేకంగా 232 ఓట్లు పడ్డాయని చెప్పారు. దేశంలోని ప్రజలందరకు ఒకే న్యాయం, ఒకే చట్టం ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు పనిచేస్తుందని, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఆమోదం తెలుపుతూ తీసుకున్న నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ ప్రభుత్వం మద్దతు తెలియజేయడం ప్రతి ఒక్కరు స్వాగతించాలన్నారు. ముస్లిం మహిళలకు, పేదలకు, యువతకు వక్ఫ్ బోర్డు ద్వారా వారికి సంబంధించిన ఆస్తులను కోల్పోకుండా, వారికి న్యాయం జరిగే విధంగా కార్యాచరణ చేపట్టాలని ఉద్దేశంతోనే నేడు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర సభ్యులు ఎన్వీ రమణ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, కుప్ప ప్రసాద్ రాయల్, మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, బాగేర్తి వెంకటేష్, టి. వెంకటేష్, మద్దు వాసు యాదవ్, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, భరత్ కుమార్ నాయుడు, సజ్జ హరీష్, పుచ్చకాయలు రమేష్ యాదవ్, సింగమాల గిరిధర్ సాయి, చైతన్య, నానీ తదితరులు పాల్గొన్నారు.

సంచార జాతుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: అమరావతి సచివాలయం నందు సంచార జాతుల సమావేశం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ మంత్రి సవిత, ప్రిన్సిపల్ సెక్రెటరీ పాల్గొని సంచార జాతుల సంఘం నాయకుల నుండి సమస్యలు తీసుకుని వాటి పై సమీక్ష చేయడం జరిగింది. కార్యక్రమంలో సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రవి, ప్రధాన కార్యదర్శి వై శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుళ్లాయప్ప, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఇందిరా దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వై.శ్రీనివాసులు మాట్లాడుతూ 1. సంచారం జాతులకు సంక్షేమ బోర్డుఏర్పాటు చేయాలని 2. గురుకుల ఆదర్శ మోడల్ స్కూల్ లలో ఎటువంటి పరీక్ష లేకుండా 10 శాతం అడ్మిషన్లు ఇవ్వాలని కోరడం జరిగింది. 3. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వాలని 4. సంచార జాతుల అట్రాసిటీ చట్టం చేయాలని, 5. భారత రాజ్యాంగంలో సంచార జాతులు పదాన్ని చేర్చి ప్రత్యేక రిజర్వేషన్ ఇవ్వాలని రాష్ట్ర సమితి నిర్మాణం చేయాలని కోరడం జరిగింది.6. చుట్టుపదలుగా ఉన్న కులాల పేరులను ఆయా సంఘాల సూచనలతో మార్పు చేయాలని కోరడం జరిగింది. 7. 90 శాతం సబ్సిడీతో నాన్ బ్యాంకు లింకేజీ తో రుణాలు ఇవ్వాలని కోరడం జరిగినది.

విష్ణురేఖకు నవోదయలో సీటు

విశాలాంధ్ర-తిరుపతి: బాలాయపల్లి మండలం పెండేరి వారి పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న తిరుమలశెట్టి విష్ణురేఖ 2025-26 నవోదయ ప్రవేశ పరీక్ష నందు ఉత్తీర్ణత సాధించి సీటు పొందడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు అంబటి బాలాజీ రాజు తెలిపారు. విద్యార్థిని ఈ ఘనత సాధించుటకు సహకరించిన బాలాయపల్లి మండల విద్యాశాఖ అధికారులు వెంకటేశ్వర్లుకి, ప్రదీప్ కుమార్‌కి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు తిరుమలశెట్టి వెంకటరమణయ్యకి, పాఠశాల సహోపాధ్యాయిని భారతికి, విద్యార్థిని తల్లి తండ్రులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానన్నారు.

రాబోయే రోజులు వైయస్సార్‌సీపివే

విశాలాంధ్ర-వెంకటగిరి: వైఎస్ఆర్సిపి వెంకటగిరి మున్సిపల్ కౌన్సిలర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానుల తో గురువారం స్థానిక నేదురుమల్లి నివాసం లోని ఎన్ జేఆర్ భవన్ లో గురువారం వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 9వ తేదీన జరగనున్న మున్సిపల్ చైర్పర్సన్ నక్క భానుప్రియ పై అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు పార్టీ నిబంధనలను పాటించి రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత చాటాలని సూచించారు. ఇక ఇటీవల వెంకటగిరి మండల సర్వసభ్య సమావేశంలో అధికార పార్టీ నేతల అధికార దుర్వినియోగంతో ఎంపీటీసీ శ్రీదేవిని సమావేశం కు హాజరు కానివ్వకుండా భయపెట్టినా ఆమె ప్రతిఘటించిన తీరు వైఎస్ఆర్సిపి కార్యకర్తల ధైర్యాన్ని చాటింది అన్నారు. ఈ అంశంపై జిల్లా పరిషత్ సీఈవో, తిరుపతి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తప్పు చేసిన అధికారులు వదలబోమని స్పష్టం చేశారు.సీఎం చంద్రబాబు పంటలకు గిట్టుబాటు ధర, అన్నదాత సుఖీభవ అందించకుండా రైతులను మోసం చేశారని దుయ్యబట్టారు. దిగుబడులు తగ్గి, గిట్టుబాటు ధర అందక టిడిపికి ఓటు వేసిన రైతుల్లో సైతం ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుందన్నారు. జెమిలి ఎన్నికల్లో వైయస్సార్సీపీ ప్రభుత్వం రావడం తథ్యమన్నారు.

రెవెన్యూ సమస్యలు పరిష్కారంలో అలసత్వం వీడండి

విశాలాంధ్ర-కుప్పం: రెవెన్యూ సమస్యల పరిష్కారం నకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. గురువారం కుప్పం ఎంపీడీఓ కార్యాలయంలో కుప్పం నియోజకవర్గం నకు సంబంధించి కుప్పం, గుడిపల్లి రామకుప్పం, శాంతిపురం మండలాల తహసీల్దార్ లు డీటీలు ఆర్ఐలు, వీఆర్ఓ లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రెవెన్యూ అధికారులు, సిబ్బంది వారి పరిధిలో గల గ్రామాల వారీగా అందిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలన్నారు. రెవిన్యూ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు రెవెన్యూ కార్యాలయాలకు రావడం జరుగుతుందని, అలా వచ్చిన వారితో మర్యాదపూ ర్వకంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విషయంలో చొరవ చూపాలన్నారు. నియమ నిబంధనలకు లోబడి సమస్యలను పరిష్కరించాలని, పరిష్కారం చేయడంలో కాలయాపన తగదని, ఇలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అందిన అర్జీలను నిర్దేశించిన సమయానికి పరిష్కారమయ్యే సమస్యలను పరిష్కరించడంలో అలసత్వం వహించి బాధ్యత రాహిత్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. సమస్యల పరిష్కారంలో పారదర్శకంగా అధికారులు పనిచేయాలని తెలిపారు. వెబ్లాండ్ ప్యూరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ స్థలాలను గుర్తించడం జరిగిందని వాటిని పరిరక్షించాలన్నారు. ఈ సమావేశంలో భాగంగా మండలాల వారీగా మ్యూటే షన్లు, ఎఫ్ లైన్ పిటిషన్, ఆర్ ఓ ఆర్ సంబంధిత అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో కుప్పం ఆర్డీఓ శ్రీనివాసులు, డిఎస్ఓ శంకరన్, కుప్పం, గుడిపల్లి, రామకుప్పం, శాంతిపురం తహసిల్దార్ లు చిట్టిబాబు, సీతారాం, కౌలేష్, శివయ్య సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎస్వి హై స్కూల్‌లో అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలు

- అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమల ఎస్వి హై స్కూల్ లో అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలతో అత్యుత్తమ విద్యను అందిస్తున్నట్లు అదనపు ఈఓ సి హెచ్ వెంకయ్యా చౌదరి పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర ఉన్నత పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా గురువారం సాయంత్రం తిరుమలలో టిటిడి అదనపు ఈఓ సి హెచ్.వెంకయ్య చౌదరి విద్యార్థులు మరియు అధ్యాపకులతో తన జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు ఈవో మాట్లాడుతూ, చాలా కాలం తర్వాత ఇలాంటి కార్యక్రమానికి హాజరు కావడం తనకు చాలా సంతోషంగా ఉందని, ఇది తన పాఠశాల మరియు కళాశాల రోజులను గుర్తుకు తెచ్చిందని ఆయన అన్నారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడం, వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంటుందన్నారు. దేశానికి మంచి పౌరులను అందించడానికి చదువుతో పాటు, ఉన్నత విలువలను బోధించాలని అధ్యాపకులకు సూచించారు. శ్రీవారి పాదాల చెంత టీటీడీ పాఠశాలలో చదువుకుంటున్న మీరందరూ ఎంతో అదృష్టవంతులు అని ఆయన చెప్పారు. పాఠశాల ప్రాంగణంలోని ఖాళీ స్థలాన్ని విద్యార్థులు తమలో నైపుణ్యం వెలికి తీసే వివిధ కళల్లో, క్రీడల కొరకు వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. తరువాత అదనపు ఈఓ వివిధ పోటీ పరీక్షలు మరియు క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, అకడమిక్ ఇన్‌చార్జ్ రంగలక్ష్మి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సురేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మామిడి చెట్లకు బాగా నీరు అందించాలి

ఉద్యాన వన శాఖ అధికారిణి ఎస్.శైలజ

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలంలోని మామిడి పంటకు ప్రస్తుతం బాగా నీరు అందించాలని ఉద్యానవన శాఖ అధికారిణి శైలజ పేర్కొన్నారు. గురువారం పాకాల మండలం లోని మామిడి తోటలను చంద్రగిరి మండల ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మామిడి కాయలు పెద్ద నిమ్మకాయ, కోడిగుడ్డు సైజు పరిమాణంలో ఉన్నాయని,రైతులు నేల స్వభావాన్ని బట్టి 7 నుండి 10 రోజులకు ఒకసారి 300 లీటర్ల నుండి 500 లీటర్ల నీటిని ప్రతి చెట్టుకు అందించాల్సి ఉంటుందని తెలిపారు. చెట్లకు నీటిని కొందరు పాదులలో ఎక్కువ మంది రైతులు డ్రిప్ పద్ధతిలో పెట్టడం జరుగుతోందనీ తెలిపారు. డ్రిప్ లో నీరు పెట్టినప్పుడు రైతులు కొన్ని జాగ్రత్తలు పాటించాలనీ, డ్రిప్ లేటరల్ పైపును చెట్టు మొదలు చుట్టూ కాకుండా పాదులలో అమర్చుకుని నీటిని అందించాలని అన్నారు. చెట్టు కెనోపి పరిధిలో పిల్ల వేరు వ్యవస్థ ఉండి తగినంత నీటిని, పోషకాలను అందించడం జరుగుతుందని,అలా కాకుండా ప్రతి రోజూ నీరు అందించడం వలన ఈ వేరు వ్యవస్థకు గాలి తగలక, పోషకాలను అందించక పోవడం వలన సాధారణముగా పిందె రాలడం కంటే ఎక్కువ శాతం పిందె రాలడం,పురుగులకు మరియు తెగుళ్ళకు అనుకూల వాతావరణంగా మారి కాయ నాణ్యత దెబ్బ తినే అవకాశం ఉంటుందన్నారు. రైతులు చెట్టుకు అవసరమైనంత మాత్రమే నీరు ఇవ్వాల్సి ఉంటుందని కాయ నాణ్యత కొరకు కాయ కోత కోసే 15 రోజుల ముందుగా చెట్లకు నీరు పెట్టడం ఆపివేయాలని తెలిపారు. తోటలలో ఎక్కడైనా తొడిమ కుళ్ళు,కాయ తొలుచు పురుగు, కాయలపైన బంక కారడం గమనించినప్పుడు నివారణకు రైతులు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3గ్రా. ఎసిఫేట్ 1.5 గ్రా(లేదా) ఎమామెక్టిన్ బెంజోయేట్-0.5 గ్రా.కాల్బోర్(కాల్షియంబోరాన్)2 గ్రా. మరియు జిగురు 0.5 మి.లీ.ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. పది సంవత్సరాల పైబడిన చెట్లకు 2 కేజీల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 250 గ్రా.యూరియా, 500 గ్రా. పొటాష్ కలిపి చెట్ల పాదులలో వేసి నీరు పెట్టడం వలన కాయ రంగు, రుచి, బ్రిక్స్ పెరిగి నాణ్యమైన పంట దిగుబడిని పొందవచ్చని రైతులకు సూచించారు.

ప్రజా సమస్యలను పరిష్కరించండి

- ఎమ్మెల్యే, కలెక్టరుకు సిపిఐ నాయకుల వినతి

విశాలాంధ్ర - పుత్తూరు: నగిరి నియోజకవర్గం పుత్తూరు, వడమల పేట మండలాల సమీక్ష సమావేశం గురువారం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్, కలెక్టర్ డా. వెంకటేశ్వర్ హాజరయ్యారు. పుత్తూరు మున్సిపల్ సమావేశంలో సిపిఐ పార్టీ పుత్తూరు పట్టణ కార్యదర్శి మహేష్ ప్రజా సమస్యల పైన ఎమ్మెల్యే, కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ పుత్తూరు పట్టణ కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ పుత్తూరు మండలంలో టిడ్కో ఇళు అసంపూర్తిగా ఉన్నాయని, లబ్ధిదారులు వడ్డీలు ద్వారా 50 వేల రూపాయలు, 25 వేల రూపాయలు ముందస్తుగా కట్టారని, కానీ లబ్ధిదారులకు ఇంతవరకు టిడ్కో ఇళ్లు అందించలేదని అన్నారు. దళితవాడల్లో స్మశాన వాటిక లేక ఈనాటికీ ఇబ్బంది పడుతున్నారని, దళితవాడలో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని, ఇళ్లు లేని నిరుపేదలకి పట్టణంలో 2 సెంట్లు, రూరల్ లో 3 సెంట్లు ఇచ్చి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని, బీసీ బాయ్స్ హాస్టల్, ఎస్సీ హాస్టల్ నూతన భవనం మంజూరు చేయాలని అద్దె భవనంలోనే ఉంటున్నారని ప్రభుత్వ భవనంలో ఉన్నవారు వర్షాలు వస్తే కురుస్తున్నాయని విద్యార్థులు ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మంజూరు చేయాలని కోరారు. ఆర్‌టిఇ ఆఫీస్‌కు సొంత భవనం ఉండాలని స్థలం కేటాయించిన నిర్మాణం చేపట్టలేదని తెలిపారు. డి.ఎస్.పి కార్యాలయం కూడా పూర్తి చేయాలని తెలిపారు. హంద్రీనీవా గాలేరు నగిరి ప్రాజెక్టును పూర్తిచేసి రైతులకు నీరు అందించాలని కోరారు. గూలురు చెరువు నీటిని శుభ్రపరిచి త్రాగునీరుగా ఉపయోగించుకోవాలని కోరారు. తెలుగు గంగ కాలువ నీరును పుత్తూరుకు మళ్లించాలని తెలిపారు. ఉప ఖజానా కార్యాలయానికి సొంత భవనం లేక అద్దె భవనంలో సంవత్సరానికి ఒక చోట మారుస్తున్నారని రిటైర్డ్ అయిన ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తహసీల్దారు కార్యాలయంలో రికార్డులు భద్రపరచుటకు గదులు ఏర్పాటు చేయాలని, దాదాపు 30 మండలాలకు సంబంధించిన పాత రికార్డులు అన్నీ కూడా ఇక్కడ ఉన్నాయని, వర్షం వస్తే తడుస్తున్నాయని తెలిపారు. సబ్ జైలు నిర్మాణానికి నిధులు మంజూరైనా ఇంతవరకు భవనం కట్టలేదని తెలిపారు. కొంతమంది ప్రభుత్వ భూములను ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు సెల్వ రాజా చారి, రవి, గోపి, మనీ భాస్కర్, రమేష్, ఇంటి స్థలం లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

సినీ నటి పూజా హెగ్డేకు ఘన స్వాగతం పలికిన మయూర్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తిస్వర స్వామి దర్శనార్థం శ్రీకాళహస్తి కి విచ్చేసిన ప్రముఖ సినీ నటి పూజా హెగ్డే శ్రీకాళహస్తి హోటల్ ఎంజిఎం గ్రాండ్ కి విచ్చేసారు. ఇందులో భాగంగా హెటల్ ఎంజిఎం గ్రాండ్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్, గుడ్లూరు ఐశ్వర్య పూజా హెగ్డేకి ఘన స్వాగతం పలికారు. తదనంతరం డైరెక్టర్ ఐశ్వర్యశాలువా కప్పి పూజా హెగ్డేని సన్మానించారు. తదనంతరం శ్రీకాళహస్తేశ్వర దర్శనానంతరం బ్రేక్ ఫాస్ట్ చేసి అనంతరం ఎంజిఎం గ్రాండ్ నందు బస చేసారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాగబాబును కలిసిన పలువురు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విజయవాడలో ఎమ్మెల్సీ, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబును గురువారం శ్రీకాళహస్తికి చెందిన పార్టీ నాయకులు వేర్వేరు సమయాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. అందులో భాగంగా జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోట వినుత, కొట చంద్రబాబు కలిసి నాగబాబును ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ముక్కంటి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అదే విధంగా జనసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ఆధ్వర్యంలో నాయకులు గరికపాటి చంద్రశేఖర్, పగడాల ప్రతాప్ తదితరులు కూడా నాగబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

పాడి పరిశ్రమ రైతులకు అనువుగా సంఘం డైరీ ప్రారంభోత్సవం

- పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల

విశాలాంధ్ర - రామకుప్పం: పాడి పరిశ్రమ రైతులకు అనువుగా పాల ఉత్పత్తికి పరస్పర సహకారంతో సంఘం డైరీతో భాగస్వామ్యం కావాలని సంఘం డైరీ చైర్మన్, గుంటూరు జిల్లా పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని బందార్లపల్లి పంచాయతీ కేంద్రంలో నూతనంగా సంఘం డైరీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 21 పాల ఛిల్లింగ్ కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని సుమారు ఆరు లక్షల లీటర్లకు పైగా క్రాసింగ్ చేయడం, 5 లక్షలు పాల సేకరణ ఊన్నత తో పాటు రైతులకు మంచి ధర కల్పించి పాడి పరిశ్రమ అభివృద్ధి కి అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు రైతులకు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, సీతాపతి, మునస్వామి, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి, మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నకృష్ణ, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

శ్రీసిటీని సందర్శించిన రష్యన్ ఫెడరేషన్ కాన్సుల్ జనరల్

విశాలాంధ్ర - సత్యవేడు: చెన్నైలోని రష్యన్ ఫెడరేషన్ కాన్సుల్ జనరల్ వాలెరీ ఖోడ్‌జేవ్ గురువారం శ్రీసిటీని సందర్శించారు.కాన్సుల్ జనరల్,ఆయనతో పాటు విచ్చేసిన అధికారుల బృందానికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికారు.ఇండో-రష్యన్ వాణిజ్య సంబంధాలు మరింత బలపడేందుకు, వ్యాపార సహకారాన్ని పెంపొందించడంలో ఈ పర్యటన అత్యంత కీలకమైనదిగా రవీంద్ర సన్నారెడ్డి వ్యాఖ్యానించారు.ఇప్పటికే రష్యన్ సంస్థ కుయిబిషెవ్ అజోట్ పరిశ్రమ ఇక్కడ ఏర్పాటైనట్లు గుర్తుచేసిన ఆయన,ఈ సందర్శన ఫలితంగా మరిన్ని రష్యన్ పరిశ్రమలు భారత మార్కెట్‌కు తమ ప్రధాన స్థావరంగా శ్రీసిటీని ఎంచుకుంటాయన్న విశ్వాసం వ్యక్తం చేశారు.శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్.శివశంకర్, ప్రెజెంటేషన్ ద్వారా శ్రీసిటీ మౌళిక సదుపాయాలు, వ్యాపారానుకూల వాతావరణం,వేగవంతమైన అభివృద్ధి గురించి కాన్సుల్ జనరల్ కు వివరించారు. శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు,వ్యాపార అనుకూల వాతావరణం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన వాలెరీ ఖోడ్జేవ్,ఒక ప్రధాన వ్యాపార గమ్యస్థానంగా దాని సామర్థ్యాన్ని ప్రశంసించారు. శ్రీసిటీకి ఉన్న బహుళ ప్రయోజనాల దృష్ట్యా, విభిన్న తయారీ రంగాలకు చెందిన మరిన్ని రష్యన్ కంపెనీలు ఇక్కడ పెట్టుబడి అవకాశాలను అన్వేషించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.చర్చల సందర్భంగా శ్రీసిటీ గురించిన వివిధ అంశాలపై ఆరా తీసిన రష్యన్ అధికారులు, శ్రీసిటీ ఏర్పాటు, ప్రభుత్వం అందించే వ్యాపార ప్రోత్సాహకాలు, ట్యాక్స్ మినహాయింపులు, కస్టమ్స్ విధానాలపై ప్రశ్నల ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.పర్యటనలో భాగంగా కాన్సుల్ జనరల్ శ్రీసిటీ పరిసరాలతో పాటు కుయిబిషెవ్ అజోట్ పరిశ్రమను సందర్శించారు. మరియు సిద్ధార్థ లాజిస్టిక్స్ పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ నిశ్చల్ పాధ్యాతో చర్చలు జరిపారు.

ముక్కంటి సేవలో పూజా హెగ్డే

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం ప్రముఖ సినీ హీరోయిన్ పూజా హెగ్డే కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు ఆమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు. ముందుగా ఆమె ప్రత్యేక రాహుకేతు సర్పదోష నివారణ పూజలను చేయించుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. మృత్యుంజయస్వామి సన్నిధిలో వేదపండితులు ఆమెను ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారుల హరియాదవ్, రవి తదితరులు పాల్గొన్నారు. కాగా అంతకు ముందు హెటల్ ఎంజీఎం గ్రాండ్‌లో బస చేశారు. ఆమెకు ఎంజీఎం సంస్థల డైరెక్టర్ గూడ్లూరు మయూర్, గుడ్లూరు ఐశ్వర్య స్వాగతం పలికారు. ఆమెను ఘనంగా సన్మానించారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
ఆఫీస్ క్లర్క్ కావలెను
విశాలాంధ్ర దినపత్రిక తిరుపతి ఎడిషన్ కార్యాలయంలో పనిచేయుటకు ఆఫీస్ క్లర్క్ కావలెను.
- కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి, MS OFFICE, EXCEL తప్పని సరి
- డిగ్రీ పాసై ఉండాలి
- అడ్వర్టైజ్‌మెంట్, సర్క్యులేషన్ విభాగాల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
ఎడిషన్ మేనేజర్, విశాలాంధ్ర - తిరుపతి: 9490952129